# మాతృక

**కథానిక**

మల్లాది వెంకట కృష్ణమూర్తి

నాకు తెలుగులో వచ్చే సినిమాలు తక్కువ. ఈమధ్య వచ్చిన సినిమా ''కుదరని జంటలు'' నన్నమితంగా ఆకర్షించింది. అంటీసెంటిమెంట్‌తో కూడిన విన్నూత్నమైన కథలో, పాత, కొత్త నటుల మేలికలయికతో, చక్కని ఛాయాగ్రహణంతో ఎంతో హుందాగా వుందా సినిమా.

అది తమిళ సినిమాకి రీమేక్. మాతృక హిట్టయిన తమిళ సినిమా ఏదైతేనేం? చక్కటి అనుభూతి కలిగించే సినిమా. నేనూహించి నట్టుగానే వంద రోజులాడిందా సినిమా.

ఈరోజుల్లో తెలుగు సినిమా వంద రోజులాడటం గగనం. వందరోజులాడిన శుభ సందర్భంగా పండగ చేయదలచు కొన్నారు చిత్ర నిర్మాతలు.

ఆ శతదినోత్సవ వేడుక హైద్రా బాద్‌లో, ఆ చిత్రం ప్రదర్శింపబడు తున్న థియటర్‌లో చేయ నిశ్చయిం చారు. అనుకోకుండా నాకు, ఇన్‌వి టేషన్ లభించింది ఆ వేడుకకి. నేను పని చేసే ఫేక్టరీకి పోలిథిన్ బేగ్స్ సరఫరా చేసే డీలర్ నాకు ఇన్విటేషన్ కార్డు ఇచ్చాడు. బహూశ, ఆయన గుజరాతీ కాబట్టి, ఇంట్రెస్ట్ లేక, తనకొచ్చిన కార్డ్‌ని నాకిచ్చాడు. (ఆయన బిల్స్ పాస్ చేయటం నా చెయ్యికూడా వుంది మరి).

ఉదయం, ఎనిమిదిన్నరకి, ఆ థియేటర్‌కు చేరుకొన్నాను. హాలు లోపల బయటా జనం.

ఒకానొక సుప్రసిద్ధ హాలీవుడ్ నిర్మాత ఆ రోజు హైద్రాబాద్‌లో వుండటం సంభవించిందట. 'కుదరని జంటలు' నిర్మాతలు, కుదరదంటున్నా వినకుండా ఆయన్ని అధ్యక్షుడిగా వుండ టానికొప్పించి లాక్కొచ్చారు.

కొత్త నటీనటుల పరిచయం, బహు మతులివ్వటం, వివిధ వ్యక్తులు మాట్లా డటం వగైరా కార్యక్రమాలన్నీ వరసగా అయాయి.

చివరికి ఆ హాలీవుడ్ నిర్మాత మాట్లాడాల్సిన అంశం. ఆయన ఇంగ్లీ షలో ఉపన్యాసం చెప్తూంటే తెలుగులో అనువదించి చెప్పటానికి ఇంటర్ ప్రటరిని ముందరే సంపాదించటంతో నాలాంటి వారికి ఆయన ఉపన్యాసం

## అప్పుడే ఇంత...

'శ్రీవిరించి'

మనోహర కవిత్వం వల్ల
మనసుకు సంతోషం
కాని - కవులు కష్టాలు
మిక్కుటంగా వర్ణిస్తారు.
అదృష్టం యే దిక్కుగా నడిపిస్తే
ఈ జీవితం అటు పయనిస్తోంది.
నా తల ముగ్గు బుట్ట అయింది
ఒకటే పశ్న అందరూ నన్ను
'అప్పుడే ఇంత ముసలివాడివయ్యావేం?'

మల్లెపువ్వులాంటి జవ్వని నిన్న
పుష్పగుచ్ఛ మిచ్చి చూచింది నిదానించి
పెదవి విప్పి మాటాడలేదు సుకుమారి

అర్థం చేసుకొవటానికి సహాయపడింది.

ఎక్కువసేపు మాట్లాడలేదు, మిస్టర్ జేమ్స్ పీటర్. క్లుప్తంగా ముగించాడు.

"ఈ దినం చాలా సుదినం. నాకీ అవకాశం ఇచ్చిన ఈ చిత్ర నిర్మాతలకి ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియచేసు కొంటున్నాను. ఎందుకంటే ఈ 'కుదరని జంటలు' (కుడ్రన్ జాంట్లు) సినిమా చూసే అవకాశం, లేకపోతే కలిగేదే కాదు. ఇది తమిళం (టామ్లి) అనే భారతీయ భాషలో కూడ తీయబడి రజతోత్సవం చేసుకొందని చెప్పారు. నేనా సినిమా కూడ చూడాలను కొంటున్నాను. ఈ సినిమా చాలా బాగుంది. ఆ తమిళం (టామ్లి) సినిమా ఇంకాబాగుందో లేదో నాకు తెలియలేదు. నేనా సినిమా ఇంకా చూడలేదు కాబట్టి. కాని, ఈ 'కుదరని జంటలు' (కుడ్రన్ జాంట్లు) అనే సినిమాకి ఒరిజినల్ అయిన 'ఫోర్టిన్ కేరట్స్' అనే సినిమా ఇంకా బ్రావుందని నొక్కి చెప్పగలను. కారణం నేనే ఆ చిత్రనిర్మాతని. నా అను మతి లేకుండా ఇంత ధైర్యంగా నా చిత్ర కథని షాట్‌వైజ్‌గా దొంగిలించి నన్నే ఇలా పిలవడం యాదృచ్ఛికమా ? లేక తెలియకా ? చెప్పగలను కారణం. 'నేనే ఆ చిత్ర నిర్మాతని. థాంక్ యూ వన్ అండ్ ఆల్ లేడీస్ అండ్ జంటిల్‌మన్."

మర్నాడు పేపర్లో ఇలా వ్రాశారు విలేకరులు. ప్రఖ్యాత హాలివుడ్ చిత్ర నిర్మాత మిస్టర్ జెమ్స్ ఫిటర్ విలేఖరుల కిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఒకే ఒక్క వాక్యం చెప్పారు. "ఒకప్పుడు బ్రిటిష్ పాలకులు భారతీయ సంపదను కొల్ల గొట్టుకుపోతే ఇప్పుడు భారతీయ చిత్ర నిర్మాతలు కొందరు అమెరికన్ చిత్ర సాహిత్యాన్ని దొంగిలిస్తున్నారు. మే గాడ్ బ్లెస్ దెమ్."

కాని ఆమె భావం పసిగట్టటం
కాదు కష్టం
మిల మిల లాడుతున్న కళ్లలో
అది సుస్పష్టం
'అప్పుడే ఇంత ముసలివాడివయ్యావేం?'

జీవితం వేటలో పరవళ్లు తొక్కుతూ
పగలు రాత్రి అనకుండా
అంతటా తిరిగాను
కొండలు - కోనలు - మైదానాలు
గాలించాను
నేను విడిచిన ప్రతిబాణం అడుగుతూంది
'అప్పుడే ఇంత ముసలివాడి వయ్యావేం?'

నా సహస్ర తంత్రుల వీణను
తారస్థాయిలోనో మంద స్వరంలోనో
మోగిస్తాను
నా హృదయాన్ని బద్దలుకొట్టే పిశాచి
అబద్ధాల పుట
క్రూరంగా కోరగాచూస్తూ అడుగుతాడు
'అప్పుడే ఇంత ముసలివాడివయ్యావేం?'

తల పండిపోయింది
హృదయం మటుకు సృష్ట్యాదిలో ఎంత
తేజోమయంగా వున్నదో యిప్పుడూ
అలాగే వుంది.
నా తల ముగ్గు బుట్ట అయిపోయినా
నాలో యింకెన్ని మార్పులు చేర్పులు
వచ్చినా
నా దేశం - నా ప్రజలు మటుకు
ఎప్పుడూ అనరు
'అప్పుడే ఇంత ముసలివాడివయ్యావేం?'
అని.

(Samed vurgan గీతిక ఆధారంగా)